

SPECIAL EDITION

# వెలిచాలకే..

## కరీంనగర్ ఎంపీ టికెట్ రాజేందర్ రావుదే..

### ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్

**ఫ్యామిలీ బ్యాగ్రౌండ్, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో..**

**జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సంబురాలు**

**ఇక ప్రచార కదనరంగంలోకి వెలిచాల**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

ఎన్నో సమావేశాలు.. మరెన్నో సమాలోచనలు.. ఎట్టకేలకు కొలిక్కి వచ్చాయి. ఎంతో ఉత్కంఠ.. మరెంతో సమీకరణాల మధ్య కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఫైనల్ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా హాట్ సీట్ అయిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి సీనియర్ నేత వెలిచాల రాజేందర్ రావు బరిలో దిగుతున్నారు. ఎస్.. వెలిచాల అభ్యర్థిత్వాన్ని పార్టీ హైకమాండ్ ఎట్టకేలకు అనౌన్స్ చేసింది. దాంతో ఇన్నిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అటు సామాజికవర్గ సమీకరణాలు.. వెలిచాల ఫ్యామిలీ బ్రాక్‌గ్రౌండ్ పార్టీ గెలుపునకు కలిసొస్తాయని అధిష్టానం ఆలోచనకు వచ్చి ఖరారు చేసింది. వెలిచాల పేరు ప్రకటించడంతో.. ఇక ప్రచార కదనరంగంలోకి దిగేందుకు ఆయన కసరత్తు ప్రారంభించారు. ఆలస్యం చేయకుండా రేపటి నుంచి ప్రచారపర్వంలోకి దిగేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు.

TELANGANA CAPITAL

తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

మంగళవారం 16 ఏప్రిల్ 2024 www.telanganacapitalnews.com

### క్లీన్ ఈమేజ్..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో క్లీన్ ఈమేజీ ఉంది. ముందు నుంచి వాళ్ల ఫ్యామిలీ పేదలను ఆదుకోవడంలోనూ.. సహాయం చేయడంలోనూ ముందుంటారు. ఏ గ్రామంలో సమస్య ఉన్నదని తెలిసినా.. దాని పరిష్కారానికి ఏమాత్రం వెనక్కి తగ్గరు. ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ గ్రామాలను బాగు చేస్తూ వస్తున్నారు. ఆ సేవ.. ఈ సేవ అని కాకుండా ప్రతిదాంట్లోనూ పేదలకు అండగా నిలుస్తున్నారు. విద్యార్థులకు చదువు అందిస్తున్నారు. గ్రామాలకు తాగునీరందిస్తున్నారు.

### తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకొని..



మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడే రాజేందర్ రావు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. దాదాపు దశాబ్ద కాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. మరోమారు తన భవిష్యత్తును పరీక్షించేందుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. కరీంనగర్‌ను వేదికగా తీసుకొని ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్లాలని ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. వెలిచాల జగపతిరావు రాష్ట్రంలోని కీలక నేతల్లో ఒకరిగా ఎదిగారు. రామడుగు మండలం గుండిగోపాలరావుపేట సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్సీగానూ కొనసాగారు. అలాగే.. తెలంగాణ లెజస్లేచర్ల ఫోరం కన్వీనర్‌గా.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల ఫోరం కన్వీనర్‌గానూ జగపతిరావు కొనసాగారు. మార్క్‌ఫెడ్ చైర్మన్‌గానూ పనిచేసిన ఆయన.. తెలంగాణ నేపథ్యం గురించి.. ఎన్నో రచనలు సైతం చేశారు.

### రాజేందర్ రావు బయోడేటా..

ఢిల్లీలోని రామ్ జాస్ కాలేజీలో రాజేందర్ రావు బీఏ హానర్స్ పూర్తిచేశారు. ఉస్మానియా క్యాంపస్‌లో 1983లో ఎంబీఏ పూర్తి చేశారు. ఓ నిర్మాణ కంపెనీకి ఎండీగా వ్యవహరిస్తున్న ఆయన 1989లో గుండిగోపాల్ రావుపేట సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1991-1994 వరకు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా.. మార్కెట్ కమిటీ చాంబర్ స్టేట్ సెక్రటరీగా కొనసాగారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, కార్యదర్శిగానూ కొనసాగారు. 1992లో నెడ్ క్యాప్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2001-2004 వరకు టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా యువజన, విద్యార్థి విభాగాల ఇన్‌చార్జిగా పనిచేశారు. 2004లో చొప్పదండి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగారు. దాదాపు 30 వేల ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.

### సంజయ్, వినోద్‌కు దీటైన అభ్యర్థి



వెలిచాల రాజేందర్ రావును కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపైనా కాంగ్రెస్ పార్టీ కసరత్తు భారీగానే కసరత్తు చేసింది. ఈ స్థానం నుంచి మరోసారి సిట్టింగ్ ఎంపీ బీజేపీ తరపున బండి సంజయ్ బరిలో దిగుతున్నారు. ఇక.. బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోటీ చేస్తున్నారు. వీరిద్దరికి పోటీ ఇవ్వడమే కాకుండా.. కాంగ్రెస్ పార్టీ కంపల్సరీ గెలవాలంటే గట్టి అభ్యర్థిని బరిలో దింపాలని రాజేందర్ రావు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. వెలిచాల అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో ఇతర పార్టీల నుంచి కూడా ఆయనకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ ఎన్నికల్లో తన విజయం ఖాయమనే ధీమాతో వెలిచాల ఉన్నారు.